విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 31, జూలై 2025

ఇచ్చిన హామీల అమలెక్కడ..?

విశాలాంధ్ర- యాడికి: మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం కూటమి ప్రభుత్వ హామీల ను వైసిపి నాయకులు ఎండగట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకట్రామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఇంటింటా పర్యటించి చంద్రబాబు మోసాల ను ఎండగట్టారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాల ను ప్రజలకు వీడియో రూపంలో వివరించారు.అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి..తీరా అధికారం లోకి వచ్చాక మోసం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సర్పంచ్ ఓంకారమ్మ, సాంబశివుడు,ఎం రసూల్, షామీర్, మల్లికార్జున, యుగేంద్ర,విశ్వనాథ్, చాకలి వీరాంజనే యులు,లాలు,ఇబ్రహీం, కుల్లాయి రెడ్డి,హాజీ భాష, బాబా ఫక్రుద్దీన్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

రైతు సంక్షేమ ఫలాలు పాతప్పులకా..!

విశాలాంధ్ర-శింగనమల : రైతాంగ సమస్యలపైన ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరు స్టేట్ బ్యాంక్ మేనే జర్ అంజిబాబుకి వినతిపత్రము ఇచ్చారు. ఈ సంధ ర్భంగా జిల్లా రైతు సంఘం అద్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ బ్యాంకుల పరిది యందు అనేక మంది రైతులు, కౌలురైతులు, పేదలు, లబ్దిదారులు ఉన్నారని, ముఖ్యంగా గత 5,6 సంవత్సరాలుగా వర్షా లు లేక అనేక మంది రైతులు, కౌలు రైతులు, పంటలు సాగు చేసి నష్టపోతూనే ఉన్నారని, తల్లికివం ధనం, విద్యార్థుల పీజురీయింబర్స్ మెంట్, ఉపాదీ హామీ శ్రామికుల కూలి నగదును పాతబకాయిల పేరుతో అప్పులకు జమ చేసుకుంటున్నారని, తక్షణమే ఈ ప్రక్రి యను నిలుపుదల చేయాలన్నారు. వన్ టైమ్ సెటిల్ మెంట్ చేసి రైతులకు తక్షణమే స్కేలాఫ్ ఫైనాన్స్ ప్రకా రం రైతులకు ఋణాలు అందించాలని, బంగారు ఋ ణాలు వడ్డీమాత్రమే కట్టించుకొని రెన్యూవల్ చేయా లన్నారు. చాలామంది పేద రైతులు చేతివృత్తుల వారు ఉన్నారని, వారిజీవన భృతికోసం, ప్రత్యామ్నాయంగా బ్యాంకునుండి పాడి పశువులు, గొర్రెలకు మేకలకు ,రుణాలు, ఇచ్చిఅదుకోవాలన్నారు. పంట గిట్టుబాటు ధరలు లేక పంటలు సక్రమంగా పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున కనీసం బ్యాంకుల ద్వారా నైనా అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. అలాంటప్పుడు వారి జీవన పరిస్థితులు మెండుగా ఉంటాయని, ఒకప్రక్క ప్రయివేట్ ఫైనాన్స్ వడ్డీవ్యాపారుల దగ్గర కంతులుకట్టలేక వారివేదింపుల వల్ల జీవితాలు బుగ్గిపాలవుతున్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొనిపాడిపశువులకు,షెడ్లనిర్మాణాలకు,పశుపోషకా లకు చేతివృత్తులవారికి, అన్నివర్గాల వారికి, ఋణాలు పీఎంజీబీ ద్వారా విరివిగా లబ్దిదారులకు అందించాల న్నారు. గారిదిన్నె సిపిఐ మండల కార్యదర్శి రాముడు ,సీపీఐమండల సహాయ కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు,నల్లప్ప,శంకర, నారాయణ స్వామి, ముత్యాలు, సురేష్ ,అదెన్న తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాలే విద్యుత్ మీటర్ రీడర్లకు సకాలంలో జీతాలు, ఇఎస్ఐలు చెల్లించాలని ఏఐటియుసి ఆద్వర్యంలో బుధ వారం విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ దర్నా కార్యక్రమానికి అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యలనుద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, మీటర్ రీడర్స్ గౌరవాధ్యక్షులు జె.రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం నవంబరు నుండి ఈపీఎఫ్ పెండింగ్లో ఉన్నటువంటి మ్నెత్తాన్ని వెంటనే చెల్లించాలని ఎస్ఇని నిలదీశారు. కార్మికులచే క్రమం తప్ప కుండా పని చేయించుకోవడం జరుగుతుందని సకాలంలో జీతాలు,ఇఎస్ఐలు ఎందుకు చెల్లించరని వాటిని అడిగితే అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేయడం దుర్మార్గమని రాజారెడ్డి పేర్కొన్నారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ మరియు మే నెలకు సంబంధించిన ఈపీఎఫ్, ఈఎస్ఐ కట్టనందు మీటర్ రీడర్స్ కు ఈఎస్ఐ హాస్పిటల్కు వెళ్ళినప్పుడు వైద్యం చేయలేదని ఇఎస్ఐ చెల్లించకపోవడం వలన ఫీల్డ్లో వెళ్ళినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు బాధ్యతలు ఎవ్వరినీ రాజేష్ ప్రశ్నించారు. కార్మికులకు ప్రమాదం జరిగితే వారి కుటుంబాలను ఎవ్వరు కాపాడుతారని ఆయన అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రమేష్, ఎస్పీడీసీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి రామ్, భీమప్ప, కోశాధికారి దస్తగిరి, సలీం, రంగ స్వామి మరియు ఉమ్మడి జిల్లా మీటర్ రీడర్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం రూరల్ మండ లంలో సోమల్ దొడ్డి దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొన్ని రోజుల క్రితం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగి ంది. ఆవిష్కరణ కార్యక్రమానికి రాలేనందువలన ఈరోజు సోమల్ దొడ్డి దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పోడవ డానికి దేశంలో ఒక పెద్ద ప్రయత్నం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా లౌకికవాదులు ప్రజాతంత్ర వాదులు కుల సంఘాల నాయకులు వామపక్ష భావజాలం కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపుని చ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజలు వేల సంఖ్యలో కులాలు, మతాలు, వివిధ భాషలు మాట్లాడేవారు మనందరం సమైక్యంగా ఉన్నామంటే దానికి ప్రధానమైన కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగాన్ని మార్చే దాంట్లో ప్రయత్నం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు ప్రజాతంత్ర వాదులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళలపైన దళితులపైన చిన్నారుల పైన దాడులు హత్యాచారాలు ఆపాలని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, సింగనమల నియోజకవర్గం కార్యదర్శి కత్తి నారాయణ స్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐఎ స్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అనంత పురం రూరల్ మండల కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి నరేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ,నాయకులు దుర్గాప్రసాద్, ఆనంద్, మంజునాథ్, చందు, సమీర్,నరసింహులు, రామంజి, సుంకయ్య, చాందు, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లోని పలు కోర్సులకు ఎన్‌బిఏ అక్రిడేషన్

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: మదనపల్లి ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ డీమ్డ్ యూనివర్సి టీకి ఎన్‌బిఏ అక్రిడేషన్ మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజు బుధవారం తెలిపారు. బీటెక్, ఏంబిఏ, ఎంసీఏ కోర్సులకు మూడు సంవత్సరాలు పాటు అక్రిడేషన్ వచ్చిం దని అన్నారు. వర్సిటీలో నైపుణ్యం, నాణ్యమైన విద్య, ఫలితాల ఆధారంగా స్థిరమైన, పారిశ్రా మిక శిక్షణ, ఉపాధి కల్పన, విద్యార్థుల ప్రగతికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. విద్యార్థుల కలల స్వప్న నెరవేర్చేందుకు నిరంతర అధ్య యనం, పారిశ్రామిక ఉపాధి కల్పన అందిస్తామన్నారు. ఎన్‌బిఏ అక్రిడేషన్ రావడం బట్ట కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

భాదితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం : కీర్తన ఫైనాన్స్ ప్రజల సొమ్మును భద్రతాపరమైన ప్రమాణాలు పాటించ నందుకు నిరసనగా ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ డబ్ల్యు ఆద్వర్యంలో ఆ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.పద్మావతి పాల్గొని మాట్లాడుతూ తిలక్ రోడ్‌లో నిర్వహిస్తున్న కీర్తన ఫైనాన్స్ సంస్థ ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి భద్రతా ప్రమాణాలు లేకుండా కార్యకలాపాలు చేపడుతుందని రెండు కేజీలకు సంబంధించిన బంగారాన్ని అక్రమంగా దాచి ఉంచిన విషయం బహిర్గతమైందన్నారు. ఈ మోసాలకు ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి ఈ ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్ అయినప్పటికీ ప్రాంతీయ పోలీస్ శాఖ సమగ్ర విచారణ జరపకుండా దోషులను రక్షించే వైఖరి అవలంబించడం అత్యంత బాధాకరమని బాధితుల తరఫున ప్రశ్నించేందుకు వెళ్లిన ఏఐవైఎఫ్ నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడేనని దొంగలను పట్టుకోమని ప్రశించే వారిపై కేసులు బనాయించడం సిగ్గుచటన్నారు. బాధితుల ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ సంస్థను కొనసాగనివ్వడం ఏమిటి ఆతర్యమని వారు ప్రశ్నించారు. నిందితు డిపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో పోలీసుల బాధితు లకు సమాధానం చెప్పాలన్నారు. పోలీసుల మౌనానికి అసలు కారణం ఏమిటిని వారు బాధితుల తరుపున ప్రశ్నించారు. తక్షణం మే సమగ్ర విచారణ చేపట్టి కీర్తన ఫైనాన్స్ కార్యాలయాన్ని సీజ్ చేసి బాధితులకు న్యాయం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసు కోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఫైనాన్స్ కార్యాల యంలో ప్రజా సంపద ఉందిని దానిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారులదే దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్, కన్నా,శర్మాస్,దేవేంద్ర ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నగర నాయకులు జానకి యశోదమ్మ, కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లు సీజ్

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని తరిమెల గ్రామ సమీ పంలోని పెన్నానది నుండి అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇసుకను తరలి స్తుండగా అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి గార్లదిన్నె పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఆర్డీఓ కేశవ నాయుడు మాట్లాడుతూ శింగనమల తహశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో అర్ధరాత్రి పెన్నానదిలో తనీఖీలు నిర్వహిస్తుండగా తరిమెల సమీపం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై దాడులు నిర్వహించి ఆ వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇద్దరు మట్కా బీటర్లు అరెస్ట్

విశాలాంధ్ర - తాడిపత్రి : ఇద్దరు మట్కా బీటర్లను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై ధరణి బాబు పేర్కొన్నారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై ధరణిబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలం లోని చుక్కలూరు క్రాస్ వద్ద ముద్దాయిలు కాకర్ల రాఘవేంద్ర టి. అంగడి వద్ద మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగ పదేశములో కింద కూర్చొని, డబ్బులు లెక్కపెట్టుకుంటూ మట్కా చీట్టీలు, చార్ట్ చూచుకుంటూ ఉన్నారు. దీంతో వారిని అనుమానంతో అరెస్ట్ చేసి విచారించగా కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణం పుల్లారు బావి వీధికి చెందిన కాకర్ల మల్లికార్జున కాకర్ల రాఘవేంద్ర (22), అదే గ్రామానికి చెందిన కాకర్ల రంగప్ప కుమారుడు కాకర్ల మల్లికార్జున (51) అను ఇద్దరిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నగదు లక్షా పదిహేడు వందల డెబ్బై రూపాయలు, 07 మట్కా చీటీలు, రెండు బాల్ పెన్నులను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని, జిల్లా వ్యవ సాయ అధికారి, ఉమా మహేశ్వరమ్మ బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఉపయోగపడే ఎరువులు విత్తనాలు పురుగుమం దులు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న యూరియా నిల్వలను కొనుగోలు ప్రక్రియలను యూరియా స్టాక్ వివరాలను పరిశీలించారు. అదేవిధంగా బిల్ బుక్కు, స్టాక్ రిజిస్టర్ను ధరలు పట్టికలను కూడా పరిశీలించడం అయినది. ప్రతి రైతుకు అన్ని వివరాలతో కూడిన బిల్లును కచ్చితంగా ఇవ్వాలని ఫర్టిలైజర్ వ్యాపారులను ఆదేశించారు. యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మిన అధిక ధరలకు అమ్మిన ఎరువులు చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు నానో యూరియా, నానో డి ఏ పి వైపు ఆసక్తి చూపాలని కోరారు. ఒక రైతుకు మూడు బస్తాలకు మించి అమ్మకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి, సాయికుమార్ ,సొసైటీ సీఈఓ హనుమంతు,రైతులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు వితరణ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో బుధవారం తిప్పారెడ్డిపల్లె గ్రామానికి చెందిన సారెడ్డి రాజాభాస్కర్ రెడ్డి (డిష్ రాజు), భార్య రమాదేవి, కుమారుడు రుక్మానందరెడ్డి, కోడలు మానస వీరి కుటుంబము అగాపే ఆశ్రమానికి సరుకులు, పండ్లు పంపిణీ చేశారు.అదేవిదంగా అగాపే ఆశ్రమానికి, రాజా భాస్కర్ రెడ్డి ప్రతినెల ఆశ్రమానికి ఆర్థిక సహాయం అందజేస్తు తన దాతృత్వం చాటుకుంటున్నారు.ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆయనకు ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాయలసీమ ద్రోహి జగన్..!

విశాలాంధ-కళ్యాణదుర్గం: రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టల సత్వర పూర్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. స్థానిక ఎమ్మెల్య సురేంద్రబాబుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ శంకుస్థాప నలు చేశారు. చాపిరిలో జరిగిన గ్రామ సభకుహాజ రయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకునేందుకు విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, పార్టీ పరిశీల కుడు నాగేశ్వర్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాయలసీమ వాసిగా చెప్పుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టుకోకుండా రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేసిన హామీలు అందుతున్న తీరును నేరుగా ప్రజల ద్వారానే తెలుసుకోవాలని ప్రతి ఒక్కరిని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వారికి ఉన్న సమస్యలు ఇప్పుడు అందుతున్న పథకాల తీరును తెలుసుకునేందుకు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ఏమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో కూడా లేనంతగా ఇక్కడ తెలుగుదేశం పార్టీకి బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, ఎప్పుడు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్లు, ఇంటి స్థలాలు, ఇల్లు వచ్చేలా చూస్తానని తెలిపారు..రాష్ట్రంలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. బీటీపీ ప్రాజెక్టు పూర్తి చేయదానికి అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళ్ళు పట్టుకునైనా పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు నీరు అందిస్తానని అన్నారు.. ఇక్కడ మేము చేస్తున్న అభివృద్ధి చూసి ఈ ప్రాంతంలో వైసీపీ సానుభూతి పరులైన అనేకమంది సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీలోకి వస్తామని అడుగుతున్నారని పార్టీ ఆదినాయకత్వం ఒప్పుకుంటేనే పార్టీలోకి చేర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి సీనియర్ నాయకులు మల్లికార్జున రామాంజనేయులు శ్రీరాములు గండా వెంకటేశులు వైపి రమేష్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం

విశాలాంధ్ర-తాడిపత్రి: పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యమని ఓంశాంతి నగర్, ఏడవ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొడవండ్లపల్లి హాజీవలి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఓంశాంతి నగర్, ఏడవ వార్డు కౌన్సిలర్ కొడవండ్లపల్లి గౌసియ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం జీరో పావర్టీ పి-పోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడవండ్లపల్లి హాజీవలి, గౌసియా మాట్లాడుతూ వార్డులో కటిక పేదవారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించడానికి ఉన్నత స్థాయిలో ఉన్న వారిచే సహాయం చేసే విధంగా దత్తత తీసుకునే విధంగా ప్రోత్సహిస్తూ పేదరిక నిర్మూలన చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాబోవు రోజుల్లో ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ తమ ప్రభుత్వం నెరవేరుస్తుం దని ప్రజలకు తెలియజేశారు. మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంచార పశువులను గోశాలలకు తరలిస్తాం

విశాలాంధ్ర-గుత్తి : మునిసిపాలిటీ పరిధిలో ఆవులు గేదెలు ఇతర పశువుల యజమా నులకు మీ యొక్క ఆవులు గేదెలు,పశు వులు పట్టణంలో విచ్చలవిడిగా వదలడం వలన పట్టణ ప్రజలకు, పాదాచార్లకు, వాహన దారులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని పలు మార్లు మున్సిపల్ అధికారులు హెచ్చరించినప్పటికీ ఎటువంటి మార్పు లేద ని మీ యొక్క సంచార పశువులను ప్రజలకు ఇబ్బంది కలిగించే విధం గా వదిలిన ఎడల మీపై పురపాలక సంఘం కమిషనర్ పోలీస్ డిపా ర్ట్మెంట్ చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. కానీ మీరు యధావి ధిగా ఆవులు, గేదెలు ఇతర పశువుల వల్ల ప్రజలకు,వాహన దారులకు తీవ్రమైన అసౌకర్యం కలిగి, ప్రమాదాలకు గురవుతున్నారు. రెండు రోజుల్లో తమ లోపు ఆవులు, గేదెలు ఇతర పశువులను మీ ఇంటివద్దే కటి ఉంచుకోవలెను,లేనియెడల మున్సిపల్ చట్ట ప్రకార ముగా సెక్షన్ 254,సెక్షన్ 255ను అనుసరించి మీపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని ఒక ప్రకటనలో తెలిపారు. మీ పశువులను ఎటువంటి సమాచారం లేకుండా గోశాలకు తరలిస్తామని తెలియజేశారు.

నూతన ఆరైగా బాధ్యతలను స్వీకరించిన సందీప్

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ పట్టణం నందు గత కొన్ని నెలలుగా ఆర్ఐ స్థానంలో లేనందున ఇదివరకు ఆరై ఇన్చార్జిగా చంద్రశేఖర్ వారు కొన్ని రోజులు సేవలందించారు. వారు రాయదుర్గం బదిలీ కాగా వారి స్థానంలోన గుత్తి నుండి వచ్చిన సందీప్ వారు ఆరైగా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ విషయమే ఆయన పత్రికల విలేకరులతో తెలిపారు.

ఖరీఫ్ పంటల సాగులో మెలకువలు

విశాలాంధ్ర - కూడేరు : మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం యందు, మండల వ్యవసాయ అధికారి శుభకర్, అధ్యక్షతన ఆత్మ సౌజన్యం వారి సహకారంతో రైతులను ఉద్దేశించి ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.పద్మలత మాట్లాడుతూ. రైతులుభూసార పరీక్షాల ఆధారంగా ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు. నేల పోషక స్థితి తెలుసుకొని ఎరువుల వాడటం వల్ల అనవసర ఖర్చు తగ్గుతుందని సూచించారు. అదేవిధంగా మేలైనయాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చని తద్వారా దిగుబడి పెరిగి ఆదాయం పెరుగుతుందనితెలియజేశారు. చీడపీడలను తొలిదశలోని గుర్తించి తక్కువ ఖర్చుతో నివారించుకోగల వేప కషాయాలు మొదలైన వంటి వాడటం ద్వారా చీడపీడలను సమర్ధవంతంగాఎదుర్కోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి శుభకర్, గ్రామ సర్పంచ్ లలితమ్మరైతు సేవా కేంద్రం సిబ్బంది నరేష్, లక్ష్మీదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే చర్యలు తప్పవు



విశాలాంధ్ర-అనంతపురం: తల్లిదండ్రుల పట్లఅనుచితంగా ప్రవర్తించి వారిని ఇబ్బంది పెట్టిన చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని, ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి మలోలా హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు మరియు వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం- 2007పై అవగాహన, ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాలోలా మాట్లాడుతూ చట్టంఅమల్లో భాగంగా జిల్లా స్థాయి కమిటీ పకడ్బందీ చర్యలుతీసుకు నివయోవృద్ధులకు తగినన్యాయంచేయడానికి కృషి చేస్తామని డిఆర్ఓ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో వయోవృద్ధులు వచ్చినప్పుడు వారిని ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా అన్ని ఆసుపత్రులలో అవసరమైన మేరకు వయోవృద్ధుల ఆరోగ్య సమస్యల ను వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, పెన్షన్లు రేషన్ పంపిణీ సందర్భాల్లో కూడా వారిని వీలైనంతగా మానవతా దృక్పథంతో సహకరించాలని డిఆర్ఓ సూచించారు. ఈ సమావేశంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, ఏం హెచ్ వో ఈ బి దేవి, సీనియర్ అడ్వకేట్ నల్లప్ప, వివిధ శాఖలకు చెందిన అధికారులు పలువురు సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వ్యాప్తంగా అర్హులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసేక్రమంలో క్షేత్రస్థా యిలో అవసరమైన మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు సన్నద్ధం కావాలని జిల్లాఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోసంబంధిత అధికారులు చేపట్టవలసిన చర్యలపై పలు సూచనలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పథకం ద్వారా లబ్ధిదారులకు ఆగస్టు1న ఉదయం 7 గంటలకు పంపంణీ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎల్ డి ఎం ప్రత్యేక చొరవ తీసుకొని బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణచర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 2,8 0,811 అర్హత గలిగిన పెన్షనర్లు కాగా దీనికై సుమారు రూ.124.99 కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. భద్రకాళి సమేత వీరభద్రుడి కల్యాణం

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన విడపనకల్లు మండలం ఉండబండలో వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వీరభద్రస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుండే మూలవిరాట్‌లను ప్రత్యేక ఆభరణలతో అలంకరించారు. అభిషేకము, అర్చనలు, అలంకరణ, హోమాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దేదీప్యమానంగా వెలుగొందారు. కల్యాణోత్సవం సందర్భంగా ఉభయ దాతలు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మండపంలో శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కల్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కమనీయంగా జరిపారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవం వైభవంగా జరిగింది. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రైతులకు సలహాలు సూచనలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం షేక్షాన్ పల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవ సాయ అధికారి రామ కృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో రైతులకు అనేక సలహాలు సూచనలు చేశారు. పంటలకు వస్తున్న చీడపీడలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పంటల బీమా ప్రీమియం చెల్లించడానికి ఈనెల 31 వరకు గడువు ఉందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వండి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) పై జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పి4 కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) క్రింద జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో బిలో పవర్టి లైన్ క్రింద ఉన్న 20శాతం నిరుపేద ప్రజలకు పి4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వాలని అన్నారు. 2029 సంవత్సరంలోపు వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదల అవసరాలను బట్టి సహాయం అందించాలని, కుటుంబాలను దత్తత చేసుకోవాలని, అలాగే వెసులుబాటును చేసుకొని ఒక గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని అన్నారు. ఈ విషయంపై ఆయా పరిశ్రమలు యజమానులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజా, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, వివిధ భారీ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు సర్వం 'సిద్ధం'

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా రెండవ మహాసభలు నియోజకవర్గంలోని ధర్మవరంలో ఈనెల 31 వ తేదీ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ నందు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ కే. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి.రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి. జగదీష్, వక్తలుగా సిపిఐ జిల్లా కార్యదర్శి అనంతపురం కామ్రేడ్ సి. జాఫర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వి. జాన్సన్ బాబు, రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఏ. కాటమయ్య, ఏపీ .చేనేత, చేతివృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జింకా చలపతి పాల్గొంటున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ పేదల పాలిట కల్పతరువు అని తెలిపారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించుటలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా పోరాటాలు సల్పి, విజయ ఢంకా రాష్ట్రవ్యాప్తంగా మోగిచ్చిందన్నారు. పేద ప్రజలకు కావలసిన సౌకర్యాలను, అధికారుల ద్వారా ప్రభుత్వాలకు తెలియజేసి పరిష్కరించడంలో సిపిఐ పార్టీ విశేష కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు సిపిఐ పార్టీ ఒక కేంద్రమవుతుందని తెలిపారు. అన్ని వర్గాల కులాలకు, రాజకీయ పార్టీల అతీతంగా సమస్యలను పోరాటంలో ముందుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బెదిరింపులకు బెదరకుండా ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకుంటూ పోతూ ప్రజల వద్ద ఒక మంచి గుర్తింపు పొందిన పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. విద్య, వైద్య, కూడు, గుడ్డ తదితర అవసరాలు గల పేద ప్రజలకు సమకూర్చటంలో సిపిఐ పార్టీ ఇప్పటికీ కూడా ఎనలేని కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. కావున ఈ జిల్లా రెండవ మహాసభలకు సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

తాగునీరు కోసం గ్రామస్తులు కటకట

విశాలాంధ్ర - చిలమత్తూరు : మండల పరిధిలోని మరసల పల్లి పంచాయతీ భూమయ్య గారి పల్లి గ్రామంలో తాగునీరు కోసం అవస్థలు పడుతూ రైతుల బోరుబావులను ఆశ్రయిస్తున్నారు. గత వారం రోజుల నుంచి బోరుబావి రిపేరీలో ఉండడంతో గ్రామంలోని రైతుల బోరు బావులు వద్ద విద్యుత్ వచ్చే సమయం చూసి తాగు నీరును పట్టుకొనుచున్నారు, గ్రామస్తులతో వివరణ కోరగా గత వారం రోజుల నుంచి త్రాగునీరు బోరుబావి రిపేరు ఉండడంతో ఈ అవస్థలు ఏర్పడ్డాయని వాపోయారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన చూసి చూడంగానే ఫ్రీస్తున్నారని, స్టార్టర్ రిపేరి రావడంతో ఈ సమస్య నెలకొందని పేర్కొన్నారు, ఏదేమైనాప్పటికీ తాగునీరు వచ్చేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదరికం లేని సమాజం నిర్మిద్దాం : మంత్రి

జిల్లాలోనే గోరంట్ల మొదటి స్థానంలో నిలవాలి
మంత్రి సవితమ్మ పిలుపు..

విశాలాంధ్ర-గోరంట్ల : దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ప్రారంభించని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని జిల్లాలోని పెద్ద మండలంగా గుర్తింపు పొందిన గోరంట్ల మండలం మొదటి స్థానంలో నిలపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ పేర్కొన్నారు. బుధవారం గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు ఎంపీడీవో నరేంద్ర అధ్యక్షతన పీ4 అసెస్మెంట్ సర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పీ4 ప్రధాన లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. మండలంలో 1609 బంగారు కుటుంబాల ను గుర్తించడం జరిగిందన్నారు. వాటిలో 872 కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయని ఎంపీడీవో నరేంద్ర వెల్లడించారు. ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ నర్సింగప్ప, డీపీఓ సమత,ఎంపీడీవో నరేంద్ర, తహసిల్దార్ మారుతి, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మా భర్తల ఆచూకీ తెలపండి : గృహిణిల ఆవేదన

విశాలాంధ్ర-ధర్మవరం: మా భర్తలు గత 20 రోజుల క్రితం కిడ్నాప్ చేసి అక్రమంగా నిర్బంధించారని వారి ఆచూకీ ఇంతవరకు తెలియలేదని బుధవారం విలేకరుల సమావేశంలో బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గృహిణులు ఎస్.రేవతి, చెట్టా రేవతి, దుర్గాలక్ష్మీ మాట్లాడుతూ మా భర్తల యొక్క ఆచూకీ వెనివెంటనే తెలపాలని లేకపోతే పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకుంటామని వారు తెలిపారు. పట్టణం లోని ఎర్రగుంట సమీపంలో ఉన్న సువర్ణ సిల్క్స్ సంగమేశ్వర సిల్క్స్‌లో తమ భర్తలు శ్రీధర్, శివకుమార్, సుకుమార్ పనిచేస్తున్నారని తెలిపారు. ఈనెల 11న రోజువారి పనిలో భాగంగా సిల్క్ హౌస్‌కు వెళ్లినవారు నేటికీ కూడా ఇంటికి చేరలేదని వారు బాధను వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడం చాలా బాధగా ఉందని తెలిపారు. అసలు తమ భర్తలు ప్రాణాలతో ఉన్నారా.. లేదా.. అన్న అనుమానాలు మమ్ములను ఎంతగానో బాధిస్తున్నాయని తెలిపారు. మా భర్తలకు ఏదైనా హామీ జరిగితే పోలీసులకే బాధ్యత అని వారు స్పష్టం చేశారు. అనంతరం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా విచారణలో సిల్క్ హౌస్ లో నాలుగేళ్లుగా పనిచేస్తున్న ఈ ముగ్గురు అక్కడ మెటీరియల్ లో స్కాంకు పాల్పడి దాదాపు 90 లక్షల వరకు యజమానిని మోసగించడం జరిగిందని వారు తెలిపారు. యజమాని ఫిర్యాదు మేరకు శ్రీధర్,శివకుమార్, సుకుమార్ లపై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వారి భర్తలు పరారీలో ఉన్నారని, వెనువెంటనే ప్రత్యేక పోలీస్ బృందాల ద్వారా వెతికి, అరెస్టు చేసి, ధర్మవరానికి తీసుకొని వస్తామని వారు స్పష్టం చేశారు.

ఘనంగా ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ కేహెచ్ డిగ్రీ కళాశా లలో ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.ఎస్.చిట్టెమ్మ ఉమన్ ఎంపోర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, పురుషులు, పిల్లలతో సహా మిలియన్ల మంది వ్యక్తులు మానవ అక్రమ రవాణాకు బాధితులు అవుతున్నారని, ఇలాంటి వాటికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలను చైతన్య పరచడం ముఖ్య ఉద్దేశం అని విద్యార్థుల ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్. చిట్టెమ్మ, డా.బి. త్రివేణి, ఎస్.పావని, డా. ఎస్.షమీఉల్లా, బి. గోపాల్ నాయక్,యం.పుష్పావతి బి.ఆనంద్, యం.సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ,తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన చాలా అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన చాలా అవసరమని, అవగాహన చేసుకుంటే చక్కటి ఫలితాలు ఉంటాయని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని సుబ్బారావుపేట గ్రామంలో డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వరయ్యతో కలిసి పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ కూడా చట్టపరిధిలోని జీవించాలన్నారు. కుటుంబంలోని తమ పిల్లలను బాగా చదివించుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు మంచి బాట వేయాలని తెలిపారు. బాల్య వివాహాలు జరపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. గ్రామాలలో ఏదైనా సమస్యలు ఉంటే అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామకమిటీతో పార్టీ బలోపేతం

విశాలాంధ్ర - అగళి : గ్రామకమిటిలతోనే పార్టీ బలోపేతం అవుతుందని మాజీ మంత్రి నరసేగౌడ్ తెలిపారు. బుధవారం మండల పరిధి లోని రామన పల్లి, నరసంభూది, గ్రామంలో వైసీపీ నాయకుల సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయలేదని అయన పాలనలో అన్నదాత సుఖీభవ నిధులు అందించడానికి మీనామీషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. మండల కన్వీనర్ స్టుడియో శ్రీనివాస్ మాజీ కన్వీనర్ మహేంద్రా,మండల అబ్జర్వర్ సాయి లీలా రెడ్డి, అంజలి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు జయరామప్ప, గ్రామ సర్పంచ్ కృష్ణప్ప, ముద్ద రాజు, వెంకటస్వామి, స్థానిక నాయకులు ఎన్‌టి రంగనాథ్, పాపన్న, రాజశేఖర్ గౌడ్ పవన్, హనుమంతరాయప్ప, సికె.నారాయణ, వైసీపీ యువ దళిత నాయకులు ఈరన్న, డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర-రొళ్ల: రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖమంత్రిగా చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీలు పరిచేయాలని నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప జడ్పిటిసి అనంతరాజు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రొళ్ల, హులికుంట గ్రామంలో వైసీపీ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయలేదని అయన పాలనలో అన్నదాత సుఖీభవ నిధులు అందించడానికి మీనా మీషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు.

తూముకుంటలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర - హిందూపురం : నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు, సత్యసాయి జిల్లా పంచాయతీ అధికారిని సత్య సాయి జిల్లా, పెనుకొండ డివిజనల్ పంచాయతీ అధికారి ఉత్తర్వులు, హిందూపురం ఎంపీడీవో సరస్వతి, డిప్యూటి ఎంపీడీవో శివకుమార్ సూచనలు మేరకు సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప, పంచాయతీ కార్యదర్శి. కెంచరాయప్ప ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ, హరిత రాయబారులు అదనపు కూలీలు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఓ బలమైన ధ్రువబిందువు కావాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ఆంధ్రప్రదేశ్ బీజేపీకి ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పి.వి.ఎన్. మాధవ్, శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు సంబంధించి ముదిగుబ్బ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు సమగ్రంగా సన్నద్ధమవుతున్నాయి. నేడు జరగనున్న పర్యటన విజయవంతం కావాలనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానికంగా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ముదిగుబ్బ మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటన బీజేపీ పునర్నిర్మాణానికి ఒక నూతన దిశగా నిలుస్తుందని, స్థానిక ప్రజల సమస్యలపై రాష్ట్ర స్థాయి నేతలకు అవగాహన కలిగించేందుకు ఇదొక గొప్ప అవకాశమని హరీష్ బాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు మాలపాటి రామకృష్ణ, గడ్డం ఓబిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రుషి విద్యాలయ పాఠశాలలో విద్యార్థుల నడుమ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కోవడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని, శ్రీకృష్ణుని కుచేలుని కథ ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. స్నేహానికి ధనిక ,పేద, కులం, మతం, అన్ని భేదాలు లేదని వారు తెలిపారు. విద్యార్థులందరూ కూడా స్నేహభావంతో మెలిగినప్పుడే చక్కటి జీవితం లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు - కుచేలుడు, దుర్యోధన-కర్ణ వేషములు ధరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్, రెడ్డి సిఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి పాల్గొన్నారు.

ఇలాంటి ఎమ్మెల్యే రావడం సంతోషకరం

విశాలాంధ్ర - అగళి : మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎమ్మెస్ రాజు రావడం మడకశిర ప్రజలు చేసుకొన్నా పుణ్యమని జడ్పీటీసీ ఉమేష్ బుధవారం తెలిపారు. మడకశిర పట్టణం సమీపంలోని బేగర్లపల్లిలో నిర్మాణంలో ఉన్న కుంచిటి వక్కలిగా సముదాయ భవనానికి మంగళవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. మడకశిరలో వక్కలిగా కులానికి చెందిన సామ్రాట్ నాడ ప్రభు కేంపేగౌడ్ విగ్రహం ఏర్పాటుకు కృషి జరుగుతోందని తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో ఎవరైనా ఆపదలో ఉన్నా, ప్రమాదాలు జరిగి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూన్న వారికి ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలుస్తున్నారని జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే ఏదైనా పని కావాలన్న డబ్బులు ఇచ్చి పనులు చేయించుకొనే పరిస్థితి ఉండేదని అందుకు భిన్నంగా ఆర్థికంగా సహాయం చేస్తూ అన్ని వర్గాల ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధి లో పరుగులు పెట్టుతుందని తెలిపారు.

ప్రజల సహకారంతో అభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కృష్టాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం కృష్టాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన అప్ప స్వామి నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె మాట్లాడారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గం లోనీ అన్ని గ్రామాల్లో గుంతలు లేని రహదారులగా తీర్చిదిద్దుతామన్నారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే పేదల పార్టీని పేర్కొన్నారు. అదేవిధంగా ఇటీవల గసికవారిపల్లికి చెందిన రైతు దేరంగుల వెంకటరమణ ప్రమాద శావత్తు మృతి చెందడంతో బీమా కంపెనీ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్ రెడ్డి, సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు గంగాధర్, మాజీ సర్పంచ్ నారాయణస్వామి, కృష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి, నరేష్, చిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయంకృషితోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మహిళలు స్వయంకృషితోనే అభివృద్ధి చెందుతారని. జిల్లా డిఆర్డిఏ పిడి నరసయ్య, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం కొత్త చెరువులోనే బాలికల ఉన్నత పాఠశాలలో సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొండప్ప, స్టేషన్ మేనేజర్ సతీష్ రెడ్డి, చిన్న రాయుడు, మనోహర్ నాయుడు సునీత శారద తదితరులు పాల్గొన్నారు.

మా నిర్ణయాలకు విలువలేదా..!

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం నగర పంచాయతీ కార్యాలయం నందు బుధవారం కౌన్సిల్ చైర్మన్ ఉమర్ ఫరూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సిల్ సభ్యులందరూ హాజరై అధికారులు కౌన్సిలర్లకు అజెండా పత్రాలను ఇచ్చారు అధికారులు వాటిని చదువుతుండగా వాటి ఆమోదం కోసం తెలియపరుస్తుండగా కొంతమంది కౌన్సిలర్లు లేచి చైర్మన్‌తో వాగ్వివాదం చేశారు. అజెండాలో పెట్టినటువంటి పనులకు ఎవరి యొక్క సలహాలు సూచనలు తీసుకున్నారని అజెండా తయారు చేసే ముందుగా వార్డులలో కౌన్సిలర్ల యొక్క అభిప్రాయాలు సలహాలు సూచనలు తీసుకొని అజెండా తయారు చేయాలని ఇలా తయారు చేయడం వలన కౌన్సిలర్లకు ఏమి విలువ ఉంటుందని వాదనకు దిగారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా అజెండాకు ఆమోదముద్ర వేయడం తగదని మేము అంగీకరించమని కౌన్సిలర్లు ఈ విషయమై మా యొక్క అభిప్రాయాన్ని వెలిబుస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్‌కు వినతి పత్రము ద్వారా తమ సమస్యలను తెలియజేసి సమావేశం నుంచి వెళ్లిపోయారు.

ఎమ్మెల్యే ఐదు లక్షలు ఇచ్చినందుకు హర్షం

విశాలాంధ్ర-రొళ్ల: మడకశిర పట్టణంలోని బ్యాగర్లపల్లి క్రాస్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఒక్కలిగా కమ్యూనిటీ భవన నిర్మాణానికి 5లక్షల రూపాయలను మడకశిర శాసనసభ్యులు టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు తమ సొంత నిధులను ఒక్కలిగా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం పట్ల రొళ్ల ఒక్కలిగా సంఘం సభ్యులు మండల బిసి సెల్ అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. కుంచిటిగా వక్కలిగా గల అభ్యున్నతికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృషి చేస్తుండడంపై సంతోషం వ్యక్తం చేయడంతో పాటు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి సహకారాలు అందించాలి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు ను కోరారు. ఈ మేరకు బుధవారం గుడిబండ శ్రీ లక్ష్మీదేవి ఆలయ కమిటీ సభ్యులు మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయంలో కలిసి గుడిబండలో వెలిసిన శ్రీ లక్ష్మీదేవి ఆలయం దాతల సహకారంతో ప్రారంభించామని నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోయిందని ప్రస్తుతం తమరు తిరుపతి తిరుమల దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఉన్నారు కాబట్టి ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతు టీటీడీ బోర్డు నుండి సహాయ సహకారాలు అందించి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయాన్ని పూర్తిచేయాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి తిరుమల దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ దేవాలయ కమిటీ సభ్యులు శ్రీరామప్ప పూజారి నాగరాజు టీచర్ నరసింహమూర్తి ఎల్ కె.నవీన్. ప్రిన్సిపల్ కుమార్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఎంపికైన అర్చన

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌కు చెందిన వాటర్ శివ కుమార్తె అర్చన షాట్ పుట్‌లో ప్రతిభ కనపరుస్తూ నేషనల్స్‌కి ఎంపికయింది. ప్రస్తుతం వలసపల్లి జవహర్ లాల్ నవోదయ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ నెల్లూరు జిల్లాలో జరిగిన ఈవెంట్స్ లో విజయం సాధించడమే గాక కర్ణాటక రాష్ట్రంలోని గదక్ లో జరిగిన ఈవెంట్స్ లో కూడా విజయం సాధించి ఉత్తర ప్రదేశ్ ఝాన్సీలో ఆగస్టు 11న జరిగే జాతీయ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. జాతీయ క్రీడల్లో విజయం సాధించి మన మండలానికే కాక చదువుతున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందిస్తూ కోరుకుంటున్నారు.

యాజమాన్య పద్ధతులలో పంటలు సాగు చెయాలి

విశాలాంధ్ర-కదిరి: రైతులు పంటల విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ, యాజమాన్య పద్ధతులలో పంటలు సాగు చెయ్యాలని ఎడిఎ సనావుల్లా, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ పేర్కొన్నారు. బుధవారం కదిరి మండలంలోని కౌలేపల్లి గ్రామంలో పొలంపిస్తోంది కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వేరుశనగ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తూ పచ్చిరొట్టే ఎరువులు వాడుతూ నేలల ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు, భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవడంతో పాటు మల్చింగ్ విధానం పాటించడం,జీవన ఎరువులు వినియోగిస్తూ 10 శాతం ఎరువులను ఆదా చేయవచ్చునని తెలిపారు. జీవన ఎరువులు వాడకంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

పాముకాటుకు విద్యార్థి మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న మహేష్ కుమారుడు హీతిన్ 8 సంవత్సరాలు ఇంట్లో నిద్రిస్తుండగా కట్ల పాము అతని తలకు కాటేయడంతో విద్యార్థి మృతి చెందాడని,పాము కాటు వేసి తల దగ్గర ఉండడంతో కుటుంబ సభ్యులు కనుక్కొని పామును చంపేసామని అబ్బాయికి వాంతులు కావడం తో వెంటనే హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు, తల్లి శ్రీ కన్య కుమారుడు చనిపోవడంతో వారి యొక్క ఆవేదనను ఓదార్చా చేయలేకపోయారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాయకుడిని పరామర్శించిన హరీష్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలో గల బిజెపి నేత మల్లికార్జున అనుకోకుండా ప్రమాదానికి గురి కావడం జరిగింది. దీంతో మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రిలో వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం అన్ని చర్యలు చేపట్టాలని వైద్యులను వారు సూచించారు. మల్లికార్జున బిజెపికి సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్నారని,సమర్థవంతమైన నాయకుడు అని తెలిపారు. త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా తాము ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రికి తరలించే ఏర్పాటు కూడా చేస్తామని తెలిపారు.

జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-లేపాక్షి: ఈనెల 31 ఆగస్టు 1 న ధర్మవరంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గౌతం కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం లేపాక్షి లోని సిపిఐ కాలనీలో నాయకులు కాలనీవాసులు మహాసభల పోస్టర్ల ను ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఐ పార్టీ మహాసభలలో ప్రతి ఒక్కరూ పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు. సవిత గుల్జార్ రోజా వెంకటేష్ పరహన తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, జూలై 2025

సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కరువు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండలంలోని గూటిబైలు,ఎన్‌పికుంట బిసి బాలుర సంక్షేమ వసతి గృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని,బడుగు బలహీన వర్గాల విద్యార్థులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వైఎస్సార్ టి ఎఫ్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వై ప్రశాంత్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలోని విద్యార్థులకు తాగడానికి మంచినీరు కల్పించడంలేదని, మరుగుదొడ్లు దుర్వాసన వస్తున్నాయని తెలిపారు.పంచాయతీ కుళాయి నీటిని అక్కడి విద్యార్థులు తాగుతున్నారని,కలుషిత నీరు తాగి విద్యార్థులు రోగాల బారిన పడితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు చలికి వణుకుతున్నారని,ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం దుప్పట్లు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని ఆరోపించారు.హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగు పరచకపోతే ధర్నాలు, రాస్తారోకోలు చేసి నిరసన తెలుపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి,వైసిపి మండల సెక్రటరీ రామచంద్ర,సోషల్ మీడియా యాక్టివిస్ట్ రెడ్డప్ప,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు క్రిష్ణ,కె సాయి కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా ప్రేమ వాహిని రథ యాత్ర

విశాలాంధ్ర-ఉరవకొండ: శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర బుధవారం సాయంత్రం ఉరవకొండలో వైభవంగా జరిగింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా, శ్రీ సత్య సాయి సేవా ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఉరవకొండ పట్టణంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, రథయాత్రను విజయవంతం చేశారు. రథయాత్రలో భాగంగా, సత్య సాయి బాబా చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యాత్ర ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందించడానికి, సత్య సాయి బాబా బోధనలను వ్యాప్తి చేయడానికి దోహదపడింది. ఈ యాత్రలో పాల్గొన్న వారందరూ, సత్య సాయి బాబా ఆశీస్సులతో, ప్రేమ, ఐక్యతలతో జీవించాలని ఆకాంక్షించారు.

సహాయ సహకారాలు అందించండి

ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విన్నపం

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రక్రియకు సహాయ సహకారాలను అందిస్తూ వేగవంతం చేయాలని, పనుల పూర్తికి సహకరించాలని కోరుతూ కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజు సింగును ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్రస్టర్ ఏర్పాటు ప్రక్రియపై వారు చర్చించారు. ధర్మవరం చేనేత రంగాన్ని తాము సందర్శించాలని కేంద్ర మంత్రిని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో టెక్స్టైల్ పరిశ్రమ విస్తరణకు అవకాశం ఉన్న అంశాల పైన కూడా మంత్రి చర్చించినట్లు తెలిపారు. తదుపరి చేనేత కార్మికులు తయారుచేసిన శాలువాతో కేంద్ర మంత్రిని మంత్రి సత్తి కుమార్ సత్కరించారు. అనంతరం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఏందిరా భారీ పరిశ్రమలు ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతి రాజు, శ్రీనివాస వర్మను, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాసులు మంత్రి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి, శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధికి కేంద్ర మంత్రులు సహాయ సహకారాలు ఇస్తే అభివృద్ధి బాటలో నడుస్తామని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని కోరుతు మడకశిర ఎమ్మెల్యే తిరుపతి తిరుమల దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిల కు మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పి.ఎన్.మంజునాథ్,శ్రీరామప్ప, పూజారినాగరాజు,ఎల్.కె. నవీన్, లెక్చరర్ కుమార్,టీచర్ నరసింహమూర్తి, జి.కుమార్ తదితరులు కోరారు. మడకశిర పట్టణంలోని ఆర్ఎల్బి గెస్ట్ హౌస్‌లో బుధవారం వారు ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేశారు. గుడిబండ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్ స్టాప్ కు సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నిస్తుండగా ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులు వచ్చి అభ్యంతరం వ్యక్తం చేసి విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలిగించాలని చూస్తున్నట్లు వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి గుడిబండ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఉన్నటువంటి సమస్యలను గుడిబండ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో చర్చించి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపినట్లు మండల ఎంఆర్పీఎస్ నాయకులు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి దిశగా తీసుకెల్తా..

విశాలాంధ్ర-గుత్తి: జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ ప్రాంగణంలో బుధవారం ఉదయం 11గంటలకు బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు వివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా జిల్లా బిజెపి కార్యకర్తల స్థానిక స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రస్థాయి నాయకులు పలువురు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు జిల్లా బిజెపి నాయకులు, మండల అధ్యక్షులు స్థానిక బూత్ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలలో భాగంగా మన రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లి ప్రతి ఒక్క వ్యక్తికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర బిజెపి పార్టీ పనిచేస్తుందని రానున్న రోజుల్లో వికసిద్భారత్ సంకల్ప దిశగా అడుగులు వేయబోతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పలు రంగాలలో ముఖ్యంగా రైతు సంఘం గాని కార్మిక సంఘం గాని ఉద్యోగ నిరుద్యోగ మహిళల రంగంలో గానీ ప్రతి ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ బిజెపి రాబోయే కాలంలో అధికార దిశగా ప్రయనిస్తుందని వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో వేలమంది ప్రజలు కార్యకర్తలు, స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్ర అధ్యక్షుడుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, బలక నారాయణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రొయ్యల నారాయణ, భాజపా జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని సోమఘట్ట పంచాయతీ ఎస్.కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాలు మేరకు మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పతకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహులు, గోవిందప్ప,నరసింహప్ప, శివప్ప, వెంకటరాముడు, బాలాజీ,బడిగి నర్సింహప్ప, డీలర్ శ్రీనివాస్ , బూత్ కన్వీనర్ శ్రీనివాసులు, నాగభూషణ, నాగరాజు, విశ్వనాథరెడ్డి, చంద్రమోహన్, మంజునాథ్, బాలాజీ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పురం అభివృద్ధి కోసం ఢిల్లీకి బాలకృష్ణ

విశాలాంధ్ర - హిందూపురం : నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రముఖ సినీ నటుడు స్థానిక ఎమ్మెల్యే లెజెండ్ నందమూరి బాలకృష్ణ బుధవారం ఢిల్లీ చేరుకోనున్నారు. గురువారం కేంద్ర జాతీయ రహదారుల, రవాణా శాఖ మంత్రి అయిన నితిన్ జైరాం గడ్కరీతో కలిసి, హిందూపురంకు మణిహారం లాంటి రింగ్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరనున్నారు.. ఇప్పటికే 716 జి జాతీయ రహదారి ముద్దనూరు నుంచి పులివెందుల, కదిరి, గోరంట్ల హిందూపురం కగ్గలు సమీపంలోని 554 ఈ జాతీయ రహదారికి కలపనున్నారు. ఈ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి 28 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరిస్తూ పూలకుంట, కొటిపి, బేవనహళ్లి, సేవ మందిరం, నుంచి పరిగి మండలంలో 544 ఈ జాతీయ రహదారికి కలిసే విధంగా రోడ్డు మంజూరు చేయాలని కోరనున్నారు. అదేవిధంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ, యువజన వ్యవహారాల, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మండవీయాను కలవనున్నారు. రాష్ట్రంలోనే పెద్ద పారిశ్రామిక వాడైనా తూముకుంట పారిశ్రామిక వాడలో కార్మికుల ఆరోగ్యం కోసం 30 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరనున్నారు.. దీనితో పాటు హిందూపురం పట్టణ అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చేది లేవని ఉంటే వాటిని కూడా అడగను అన్నారు.. ఎమ్మెల్యే బాలకృష్ణ ఇక్కడ ఉన్న హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపిస్తుంటారు. ఒకవైపు సినిమాలు బిజీగా ఉన్ననూ, హిందూపురం అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎప్పుడు ముందుంటారు. ఇప్పటికే హిందూపురంలో రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కోసం 92.5 కోట్లు మంజూరు అయింది. పట్టణంలో పాత పైపులైను స్థానంలో కొత్త పైపులు ఏర్పాటుకు 136 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. వీటికి సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయియని, హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయం వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

టూరిజం సర్క్యూట్ కేంద్రంగా
అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-కదిరి: కదిరి ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ "ప్రసాద్ స్కీం కింద ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం సుందరీకరణకు, భృగతీర్థం (కోనేరు), సుందరీకరణకు చేపట్టనున్న అభివృద్ధి పనులు తిరుమాడ విధులు రోడ్డు వైండిగ్ పై పుర ప్రముఖ ప్రజలు,తిరుమాడ వీధి వ్యాపారస్థులు స్థానికులతో చర్చించి వారి అభీష్టం మేరకు రోడ్డు వెడల్పు పనులు త్వరలో ప్రారంభిస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వి.వి.ఎస్.శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, డిఎస్పీ శివనారాయణ స్వామి,మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి,జనసేన ఇంచార్జీ భైరవ ప్రసాద్,శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు వసంత స్వామి, పీఠాధిపతి హజరత్ సయ్యద్ షహమీర్,పట్టణ ప్రజలు ప్రజలు పాల్గొన్నారు.

ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: విద్యారంగ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గౌస్ లాజమ్ తెలిపారు. ఈరోజు వర్చువల్‌గా జరిగిన ఫ్యాప్టో సర్వసభ్య సమావేశం నందు వారు మాట్లాడారు.. ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘ సభ్యులు శ్రీనివాసులు, సుధాకర్, చంద్ర, బడా హరి ప్రసాద్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి, షమీవుల్లా ,రామక్రిష్ణ, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో చేరడానికి నేడే ఆఖరి తేదీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ కోర్సు నందు చేరడానికి ఈనెల 31 చివరి తేదీ అని ప్రిన్సిపల్ సుదర్శన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పదవ తరగతి పాసై ఇంకనూ అడ్మిషన్ పొందని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో నీట్, జేఈఈ, వంటి పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్‌ను, శిక్షణను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, కళాశాలలో విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం, ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ప్రాక్టికల్ రికార్డ్స్ అందించడం జరిగిందని, కళాశాలలో అన్ని సబ్జెక్టులకు అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్నారని, ఈ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని పులేరు రోడ్డులో గల సర్వే నెంబర్ 617- 3,4,5 లో కొనుగోలు చేసిన ముస్లిం మైనార్టీల స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ... ముస్లిం మైనార్టీ నాయకులు బుధవారం పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ మరియు తహసిల్దార్ మారుతి లకు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే ముస్లిం స్మశాన వాటికకు బండిరస్తా ఉందని సక్రమంగా లేకపోవడంతో పాటు ఆక్రమణలకు గురైందని ముళ్ళ చెట్లు రాళ్లు ఉండడంతో స్మశాన వాటికకు వెళ్లలేని విధంగా తయారైందని వెంటనే స్పందించి, యధావిధిగా రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు,దీంతో పరిశీలించి న్యాయం చేస్తామని ముస్లిం మైనార్టీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, సయ్యద్ సైఫుల్లా,డైరెక్టర్ నబీరసూల్, సుబహాన్, జబీఉల్లతో పాటు సింగిల్ విండో చైర్ పర్సన్ చందమూరి గోపాల్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-లేపాక్షి : మండలంలోని బిసలమానేపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన సీతారామా దేవాలయం నందు వెలసిన సీతారామా, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, గురు ప్రార్థన చేసారు. రక్షాబంధన అంకురార్పణ, షోడశస్తంభారాధన, కలశస్థాపన, గణపతి మూలమంత్రం హెూమం, ఆదిత్యాధి నవగ్రహ మూల మంత్ర హెూమాలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేదపారాయణం, యాగశాలర్చన, జప పారాయణములతో పాటు స్వామి వారికి ధాన్య. పుష్ప, ఫలా, సుఖ. శయ్యాదివాసము, మూర్తి హెూమము, నిత్యహెూమం, మహామంగళారతి, గర్తశోధన, యంత్రస్తాపన, అష్టబంధన సమర్పణ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పూజలకు విచ్చేసిన భక్తులందరకి అన్నదానం చేసారు. గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకోవడం తగదు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను చేయడానికి తీర్మానాలను అడ్డుకొంటున్న కొంతమంది వైసిపి కౌన్సిలర్‌లు, పెనుకొండ శాసన సభ్యులు మంత్రి సవితమ్మ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 4కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తే బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కొంతమంది వైసిపి కౌన్సిలర్ లు తీర్మానంనకు ఆమోదం తెలప కుండా అడ్డుకొన్నారని, అభివృద్ధి కావడం పట్ల వైసిపి తీరు పట్ల విమర్శిస్తూ టిడిపి కౌన్సిలర్ లు టిడిపి నాయకులు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ పెనుకొండలో శాసన సభ్యులు మంత్రి సవితమ్మ పెనుకొండ ప్రాంతం అభివృద్ధి కొరకు రైల్వే స్టేషన్ రోడ్,కోనాపురం రోడ్డు, అన్నా క్యాంటీన్, పట్టణంలోని డ్రైనేజ్ కాలువ ఏర్పాటుకు నిధులు మంజూరు ఈ విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్‌లు సప్తగిరి, హనుమంతు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ నాయకులు రామలింగ,రఘు, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, సరేంద్ర, సుబ్రహ్మణ్యం,వలీఫీరా,షఫీక్, షమీ, కృష్ణమూర్తి,ఇక్బాల్, సూరి, శ్రీహరి,ఈశ్వరయ్య,వేణు, సుబ్బు, చెండ్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర- పెనుకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి4 ప్రధాన లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. పెనుకొండలోని ఆర్డీఓ భువన విజయ కేంద్రంలో బుధవారం మంత్రి సవిత అధికారుల తోను ప్రజాప్రతినిధులతోనూ నాయకులతోను వ్యాపారస్తులతోనూ డాక్టర్లు ఇంజనీర్ల తోను ఆర్థికంగా స్థిరపడిన వారితోను కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో ఆనందరావు, డీఎస్పీ నర్సింగప్ప , డీపీఓ సమత,ఎంపీడీవో నరేష్ కృష్ణ,ఎమ్మార్వో స్వాతి, మండల నాయకులు నారాయణస్వామి, కేశవయ్య, శ్రీనివాసులు, శ్రీరామ్ యాదవ్, ఈశ్వర ప్రసాద్, బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, పెద్దన్న, కార్యకర్తలు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



విశాలాంధ్ర-రొళ్ల: పౌర హక్కుల చట్టాలపై గ్రామాల్లో ప్రజలు అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ షేక్షావలి తెలిపారు బుధవారం మండల పరిధిలోని చిగమతి గట్ట ఎం.రాయాపురం గ్రామాల్లో పౌర హక్కుల చట్టాల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజల ప్రాథమిక హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్గొనరాదని. ఎస్సీ, ఎస్టీలు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని అనవసరంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలను దుర్వినియోగ పరచవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ టి.ఇనాయిత్ తుల్లా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప,పంచాయతీ అధ్యక్షులు నారాయ ణప్ప,వీఆర్వోలు నాగరాజు గ్రామస్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎన్‌పిసిఐ లింకు చేయించుకోండి



విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండలంలో ఎన్‌పిసిఐ లింకులు కానీ రైతులు వెంటనే ఆయా బ్యాంకుల్లో గాని పోస్ట్ ఆఫీస్‌లో కానీ ఎన్‌పిసిఐ లింకులు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 2వ తేదీన ఆంధ్రప్రదేశ్,ప్రభుత్వం రైతుల కోసం ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించబో తుందని. అందులో భాగంగా అమరాపురం మండలంలో ఇంకా 314 మంది రైతులు ఎన్పీసీఐ లింకు లేకుండా ఉన్నారని అలాంటివారు ఎన్పీసీఐలింక్,చేయించుకోవడానికి మీ సమీపంలో ఉన్న బ్యాంక్‌కు గాని పోస్ట్ ఆఫీస్‌లో కానీ వెళ్లి లింకు లింక్ చేయించుకో వచ్చన్నారు. రైతుల జాబితాలను మీ రైతు సేవాకేంద్రాల దగ్గర అతికించడం జరిగిందని దయచేసి వివరాల కోసం మీ రైతు సేవ కేంద్రాల అధికారులను సంప్రదించి లింకు కాని వారు వెంటనే ఎన్పీసీఐలింక్ను చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

రైతులు చర్చలు జరిపితే తప్పుడు ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలంలోని కియా పరిశ్రమలో సంగు హైటెక్ ఈ కంపెనీలో గత వైసిపి ప్రభుత్వంలో ఎంటరైన వైసీపీకి చెందిన ఎంపీపీ భర్త వైసిపి పార్టీ కి చెందిన రామ్మోహన్ రెడ్డి కి ఉద్యోగాలు ఇచ్చే మ్యాన్ పవర్,వైసీపీకి చెందిన మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, వైసీపీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి వీరులకు ఈ కంపెనీలో మ్యాన్ పవర్, ఫుడ్ సప్లై, బాడుగకు వాహనాల సప్లై, ప్రైవేటు బస్సుల సప్లై తదితర కాంట్రాక్టులు ఉండటంతో రైతులు మంగళవారం వీటిపై నిరసిస్తూ వైసిపి వారి కాంట్రాక్టులు తొలగించాలని, కియ పరిశ్రమకి భూములు ఇచ్చిన రైతు కుటుంబంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ మంగళవారంసంగు హైటెక్ కంపెనీ హెచ్ ఆర్‌లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మండలంలోని 200 మంది రైతులు పాల్గొన్నారు వీటిపై కొన్ని వైసిపి అనుబంధ పత్రిక, చానల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ టిడిపి నాయకులు కియా పరిశ్రమ పై దాడి అంటూ తప్పుడు ప్రచారాలపై బుధవారం పెనుకొండ పట్టణంలోని అఫ్సియల్ క్లబ్ లో పత్రికా సమావేశం లో కియా పరిశ్రమ కి భూములు ఇచ్చిన రైతులు పాల్గొన్నారు.

నేడు బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని బసవనపల్లి,శివరం, గ్రామ పంచాయతీలో నేడు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు వైసీపీ మండల కన్వీనర్,త్రిలోక్ తెలిపారు. ఉదయం11:00లకుబసవనపల్లి పంచాయతీలో మధ్యాహ్నం 3-00 గంటలకు శివరం, గ్రామపంచాయతీలో నిర్వహి ంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప, అమరాపురం మండలం ఇంచార్జ్ గంగుల సుధీర్ రెడ్డి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మధుమలిరెడ్డి,హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

ఆంధ్ర జానపద గీత పరిశోధనా పత్రం స్వీకరణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్ర జానపద గీతా పరిశోధనా పత్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణ ప్రముఖ జానపద గాయని సోమిశెట్టి సరళ ఈనెల 28వ 29వ తేదీలలో కర్ణాటకలోని రామనగరం జిల్లాలో జరిగిన సమావేశంలో పాల్గొని తన జానపద గీతా పరిశోధనా పత్రాన్ని వారు సమర్పించారు. ఈ సందర్భంగా తన గాత్రములో తెలుగు జానపద మాధుర్యాన్ని జాతీయ స్థాయిలో వినిపించారు. జానపద సాహిత్యంలో పొందుపరచబడిన విలువలు వాటి విలువలను కోల్పోతున్నాయని, జానపద నృత్యం, సంస్కృతి నేపథ్యంలో భారతదేశం యొక్క మొత్తం స్వభావాన్ని పరిశీలించి పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళ జానపద అకాడమీ కార్యదర్శి అజయ్ కుమార్, చిత్రదుర్గ జిల్లా కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయ సంచాలకులు బిల్లంబ, గురునాథ్, తాలూకా కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు దినేష్, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,, తెలంగాణ, మహారాష్ట్ర నుండి 60 మందికి పైగా పరిశోధకులు రావడం జరిగిందని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని హళ్లికేరా గ్రామంలో ని శ్రీ బొమ్మలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద సీసీ రోడు నిర్మాణానికి 15 లక్షలు మంజూరు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,మండల జడ్పీటీసీ ఉమేష్ సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి,మండల టీడీపీ కన్వీనర్ తిప్పేస్వామి చొరవ తో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హళ్లికేరా అభివృద్ధి పట్ల వారు చూపిస్తున్న ఆసక్తి సహకారం అపూర్వమని దేవుడి భక్తధుల తరుపున అన్న దమ్ముల తరుపున మా మీద విశ్వాసంతో వారు చూపిన చొరవకు పూజారి వీరేంద్ర నాయక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ షేక్షావలి,ఇంచార్జ్ ఎంపీడీవో రామారావు తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో డీలర్లు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులతో పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్నర్ షిప్) కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో బంగారు కుటుంబాలు అత్యంత పేద కుటుంబాలు వారికి చేయూత నిచ్చే మార్గదర్శకాలు స్వచ్ఛంద దాతలు సాఫ్ట్వేర్ ఎన్నారై సంస్థలను ముందుకి వచ్చి ఆర్థిక సహాయంతో పాటు విద్య ఉద్యోగ అవకాశాలు వ్యాపారం మార్గదర్శకత్వం ఆర్థిక సలహాలు వంటి అంశాల్లో చేయూత అందిస్తే సమాజంలో గణనీయమైన మార్పులకు దారితిస్తున్నారు మండలంలో 1313 కుటుంబాలను ఎంపిక చేసారని అందులో 769 బంగారు కుటుంబాలను పూర్తి చేశారని మిగిలిన 544 కుటుంబాలను ఎంపిక చేసి వారి ఆర్థిక అవసరాలు సామర్థ్యం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి మార్గదర్శులుగా తమ వంతు సహాయాన్ని అందించాలని ఇందులో డీలర్లు కూడ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప,పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్,వీఆర్వోలు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రసాదించడమే ధ్యేయం



విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, సహకార దర్శి గొర్లె రమేష్ బాబు, క్యాంపు చైర్మన్ షేక్ సికిందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని స్వాతి క్లినిక్ లో ఆగస్టు మూడవ తేదీన నిర్వహించబడే ఉచిత ఐఎల్ కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ.. శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, రేషన్ కార్డు జిరాక్స్ తో పాటు ఫోన్ నెంబర్ చిరునామా తీసుకొని రావాలని తెలిపారు. కావున ఇటువంటి అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో రాధాకృష్ణ, వై కే శ్రీనివాసులు, కోటేశ్వరరావు ,చాంద్బాషా, బండి నాగేంద్ర , కెతా లోకేష్, సత్రశాల మల్లికార్జున, నాగార్జున పాల్గొన్నారు.